క్లుప్తంగా

పాఠశాలల తనిఖీ



కురవి : సీరోలు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఇస్రావత్ లచ్చిరాంనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూప్లా తండా ప్రాథమిక పాఠశాల, సక్రాంనాయక్ తండా, కాంపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు.

కెపాసిటర్లు బిగించుకోవాలి



కురవి : విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ శాఖ డీఈ విజయ్ సూచించారు. గురువారం మండల కేంద్రం శివారు రేకులతండా జీపీతోపాటు రామచంద్రాపురం గ్రామాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. అధిక లోడు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చాలని ఏఈకి సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలన్నారు. ఏఈ శారద, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బ్రేకర్ ఏర్పాటు



మరిపెడ రూరల్ : పెద్దనాగారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను గురువారం తొర్రూర్ డివిజన్ డీఈఈ జి.మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం తగ్గించాలన్న ఉద్దేశంతో కొత్తూరు ఫీడర్‌కు అదనంగా 8 కేవీఏ బ్రేకర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్లంపేట ఏఈ బి.ఖయ్యేల్, నర్సింహులపేట ఏఈ ఆర్.పాండు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన



మహబూబాబాద్ రూరల్ : సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బందికి హెచ్‌ఐవీ, ఎయిడ్స్ సిఫిలిస్, హెపటైటిస్ బీ, సీ, టీబీపై గురువారం కళాజాత నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేశ్, గౌతమి, మానస కళాజాతా ప్రోగ్రాం బృందం, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త వేస్తే జరిమానా తప్పదు



డోర్నకల్ : కల్వర్టుల, రోడ్ల పక్కన చెత్త వేసేవారిపై చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక బైపాస్ రోడ్డులో పెద్దచెరువు అలుగు కాల్వలో ముద్దు సీసాలు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడంపై స్థానికులతో పాటు మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్ బోరగళ్ల శరత్ పాల్గొన్నారు.

అద్దె భవనంలోకి సబ్‌సెంటర్



డోర్నకల్ : స్థానిక శాంతినగర్‌లోని నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించడంతో సబ్‌సెంటర్‌ను అద్దె భవనంలోకి మార్చారు. సొంత భవనం లేక రోడ్డు పక్కన సబ్ సెంటర్‌ను నిర్వహిస్తుండటంపై కథనాలు వెలువడంతో ఇటీవల డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమీలరావు డోర్నకల్‌లో పర్యటించి సబ్‌సెంటర్‌ను అద్దె భవనంలోకి మార్చాలని ఆదేశించారు. గురువారం నిర్మలా స్కూల్ వెనుక వీధిలోని అద్దె భవనంలోకి సబ్‌సెంటర్‌ను తరలించారు.

బంధంకుంట భూముల సర్వే

డోర్నకల్ : బంధంకుంటలో సమ్మర్ స్టోరేజీ కోసం 2009 వ సంవత్సరంలో తమ భూమిని వినియోగించి పరిహారం చెల్లించలేదంటూ నున్న రమణ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు బంధంకుంట భూమి విస్తీర్ణం, రమణకు సంబంధించి సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం కోసం ఎంత భూమి వాడుకున్నారనే విషయంపై అధికారులు సర్వే చేపట్టారు. ఏడీఎస్ఎల్ఆర్ నర్సింహమూర్తి, ఇరిగేషన్ డీఈఈ భద్రు, డిప్యూటీ తహసీల్దార్ వీరన్న తదితరుల ఆధ్వర్యంలో బంధంకుంట భూముల సర్వే ప్రారంభించారు.

శ్మశాన వాటికల్లో వసతుల లేమి

- దహన సంస్కారాలకు ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు

గూడూరు : మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామాలు వసతులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. పల్లెల్లో ఎవరైనా కాలం చేస్తే దహన సంస్కారాలు చేసేందుకు చోటు లేక ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితులను గుర్తించిన గత ప్రభుత్వం ప్రతీ గ్రామపంచాయతీలో వైకుంఠధామం (శ్మశాన వాటిక) నిర్మించింది. అయితే నిర్మాణాలు చేపట్టిన వాటిలో కొన్ని గ్రామాలకు దూరంగా, మరికొన్ని చోట్ల అక్కడికి చేరుకోవడానికి సరైన రోడ్డు లేకపోవడం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వైకుంఠధామాలు నిర్మించిన ప్రదేశాల్లో అక్కడ పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు నిర్మించింది కానీ నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. మండలంలో 39 గ్రామ పంచాయతీలు ఉండగా, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 30, ఉపాధి పథకం ద్వారా 9 వైకుంఠధామాలు నిర్మించారు. వీటన్నింటికీ మొత్తంగా రూ.4,91,40,000 వ్యయం చేశారు.



చక్రుతండా వైకుంఠధామం

మౌలిక వసతులు కరువు

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో నిర్మించిన వైకుంఠధామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయి. నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు లేవు. ఊరికి దగ్గరగా ఉన్న శ్మశానవాటికలకు విద్యుత్ సౌకర్యం కల్పించినా వినియోగంలో లేవు. కొన్ని చోట్ల రోడ్డు ఉన్న చిరుజల్లులకే చిత్తడిగా మారి బురదమయంగా మారుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక కొన్ని చోట్ల ఊరికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో, మరికొన్ని ఊళ్లలో చెరువుల శిఖంలో నిర్మించడంతో నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో మాత్రం గతంలో ఈ గ్రామంలోని శ్మశాన వాటికల్లో నిర్మించిన చోట ఉపయోగించడం లేదు.

గ్రామ పంచాయితీలదే పర్యవేక్షణ

మండలంలోని 39 గ్రామ పంచాయతీలలో నిర్మించిన వైకుంఠధామాల నిర్వహణ, పర్యవేక్షణ ఆయా గ్రామ పంచాయతీలదే. మండలంలో 30 వైకుంఠధామాలను పంచాయతీ రాజ్ శాఖ, తొమ్మిదింటిని ఉపాధి పథకం ఆధ్వర్యంలో నిర్మించాము. మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. కొన్ని చోట్ల స్థలాలు లేక దూరంగా నిర్మించాల్సి వచ్చింది.

– బన్సీలాల్, ఏపీఓ, ఈజీఎస్, గూడూరు

న్నాయి. అవి కూడా వైకుంఠధామంలో వద్దతిప్ప కారం చేయాల్సిన దహన సంస్కారాలు జరగడం లేదు. ప్రజలు పాతపద్ధతిలోనే కట్టెలతోనే కాల్చుతున్నారు. దూరంగా ఉన్న వైకుంఠధామాలు నిరుపయోగంగా నిలిచాయి. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నర్సింహులపేట: రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న విప్ రాంచంద్రునాయక్

- ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

నర్సింహులపేట/దంతాలపల్లి: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. ఈ మేరకు నర్సింహులపేట, దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నర్సింహులపేటలో 54 మందికి, దంతాలపల్లిలో 13 మంది లబ్ధిదారులకు రాంచంద్రునాయక్ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే చాలా అమలయ్యాయని, రైతు రుణమాఫీ చేశామని, రెండు లక్షలవరకు సంక్రాంతి వరకు పూర్తిచేస్తామని రాంచంద్రు నాయక్ అన్నారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్త ఐక్యతతో పని చేయాలన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో దాతల సాయంతో పునర్నిర్మాణం చేసిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఆయా అధికారులు, ప్రజావ తినిధులు ఉన్నారు.

స్వయం శక్తితో ఆర్థికాభివృద్ధి

మహబూబాబాద్ రూరల్: మహిళలు స్వయం శక్తితో ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీఓ పురుషోత్తం అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫామ్ యూనిట్, కుట్టు మిషన్ కేంద్రం, ఈజీఎస్ నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఇం



మాట్లాడుతున్న డీఆర్డీఓ పురుషోత్తం

దిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందన్నారు. ఏపీఎం తిలక్, ఏపీఓ రమేష్, ఈసీ రవి, సీసీ సుమలత ఉన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు తరిమి కొడతారు



గూడూరు: దీక్షకు మద్దతు తెలుపుతున్న బానోత్ శంకర్‌నాయక్

- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

గూడూరు : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకపోతే ప్రజలు తరిమికొడతారని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల ఉపవాస దీక్షకు గురువారం ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఇచ్చారన్నారు. జీఓ29 ని రద్దు చేయాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిచో ప్రభుత్వాన్ని పార్టీని ప్రజలు గ్రామాల నుంచి తరిమి కొడతారన్నారు. కార్యక్రమంలో నూకల సురేందర్, వాంకుడోతు కిశాన్‌సింగ్, బోడ కిషన్, ఆకె వీరన్న, చీదురు వెంకన్న, ఎడుమాకి వెంకన్న మద్దతు పలకగా, దీక్షలో భూక్య సురేష్, ఎండి. కరీంపాషా, బోడ ఎల్లయ్య, హైమద్‌పాషా, నూకల అశోక్, నాగేంద్రబాబు, రాజావదేటి, దోమ వెంకన్న, చీదురు అనిల్ కూర్చున్నారు.

హామీల అమలులో నిర్లక్ష్యం

మహబూబాబాద్ రూరల్ : ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కుర్ర మహేష్ విమర్శించారు. అమనగల్ గ్రామ వ్యవసాయ కూలీల సమావేశం ఆరెపల్లి సుగుణమ్మ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

ఎస్పీకి అభినందన



పీసీ అంజయ్యను సత్కరిస్తున్న ఎస్పీ

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర మొదటి పోలీస్ డ్యూటీ మీట్‌లో రూం సెర్చ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన బీడీ టీం పీసీ కొంపెల్లి అంజయ్యను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అమరులను స్మరించుకోవాలి

మరిపెడ / నెల్లికుదురు / నర్సింహులపేట / దంతాలపల్లి



: పోలీసు అమరవీరులను స్మరించుకోవాలని సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మరిపెడ ఎస్సైలు సతీష్, సంతోష్, సీరోలు ఎస్సై నగేష్, నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్‌బాబు, నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్, దంతాలపల్లి ఎస్సై రాజు, పోలీసులు పాల్గొన్నారు.

బావిలో వ్యక్తి గల్లంతు



భూక్య లాలు(ఫైల్)

చిన్నగూడూరు : మండలంలోని రామచంద్రునితండాకు చెందిన భూక్య లాలు(60) కొన్నేళ్లుగా పామాయిల్ తోటలో పాలేరుగా పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం అన్నం తిని సమయంలో పెద్ద బావిలోకి దిగి స్నానం చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. లాలు ఎంత సేపటికి రాకపోవడంతో అనుమానం వచ్చి స్థానికులు బావి వద్దకు వచ్చి చూడగా దుస్తులు బావి వద్ద ఉండి కనిపించాయి. అయితే బావిలో మునిగి నట్లు గ్రహించిన స్థానికులు లోపలికి దిగి గాలించినా ప్రయోజనం లేదు. పెద్దబావి నిండా నీళ్లు ఉండే సరికి మోటార్లతో నీటిని తొలగిస్తూ రాత్రి పొద్దుపోయే వరకు గాలింపు కొనసాగింది. ఘటన స్థలికి ఎస్సై రూప్లా చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. లాలుకి కుమార్తె, కుమారులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



తొర్రూరు /దంతాలపల్లి : ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో,దంతాలపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సంఘం నాయకులు మురళీకృష్ణ, నాగమల్లయ్య, యాకయ్య, చైతన్య, ఉపాధ్యాయులు వీఆర్‌బీయ్యా, కోశాధికారి నాగమల్లయ్యమండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎంఈఓ శ్రీదేవి, జి కొండ యాకయ్య పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

నెల్లికుదురు/తొర్రూరు/ నర్సింహులపేట / గూడూరు: తహసీల్దార్‌పై దాడికి యత్నించిన ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోడిదెంల రాజు, రెవెన్యూ అధికారులు తెలిపారు. స్థానిక తహసీల్ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికారులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా ఇసుక దందా కొనసాగించడమే కాకుండా దందాను అడ్డుకునేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన అక్రమ ఇసుక వ్యాపారి జిల్లా యాకయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లికుదురు మండలానికి చెందిన రెవెన్యూ



నెల్లికుదురు: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న రెవెన్యూ అధికారులు

అధికారులపై ఇసుక మాఫియాకు చెందిన వ్యక్తులు చేసిన దాడిని ఖండిస్తూ గూడూరు, తొర్రూరు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రెవెన్యూ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

2న సామాజిక వర్గాల సర్వే సమావేశం

మహబూబాబాద్ అర్బన్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నవంబర్ 2వ తేదీన స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషా అంశంపై సామాజిక వర్గాల విశ్లేషణ సర్వే సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహారావు గురువారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ డెడ్స్ జిల్లాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. అన్ని కులాల, సామాజిక వర్గాల, సర్వేపై తమ కులాల్లో ఉన్నటువంటి సమస్యలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక వినతులను ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. ఒక్కొక్కరు 6 సెట్లు, పాటు అఫిడవిట్ రూ. 20 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్‌పై సమర్పించాలన్నారు. జిల్లాలో అన్ని సామాజిక వర్గాల కులాల, ప్రతినిధులు, ప్రజలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కల్వర్టు నిర్మాణంలో నిర్లక్ష్యం

కొత్తగూడ : జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిపై భూపతిపేట సమీపంలో వరద నీరు మళ్లించే కల్వర్టు తవ్వి వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు నిర్మాణానికి వేసిన కొద్ది రోజులకే పగిలింది. దాని స్థానంలో మరో పైపు వేసేందుకు గుంత తీసి పైపు వేయకుండా అలాగే వదిలేశారు. దీంతో పక్కన ఉన్న కొద్ది పాటి స్థలం నుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో అక్కడ గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గురువారం మహబూబాబాద్–కొత్తగూడ



దిగబడిన మహబూబాబాద్–కొత్తగూడ బస్సు

బస్సు దిగబడడంతో అవస్థలు పడ్డారు. కాంట్రాక్టర్ నాసి రకం పనులు చేయడం, మధ్యలోనే పనులు ఆపివేయడంతో ప్రయాణికులకు శాపంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని పనులు నాణ్యతగా వెంటనే చేయించాలని కోరుతున్నారు.

గెలుపోటములు సహజం



మహబూబాబాద్ అర్బన్: ట్రోఫీ అందుకుంటున్న జిల్లా క్రికెట్ జట్టు



తొర్రూరు రూరల్: విజేత జట్టుతో నిర్వాహకులు

మహబూబాబాద్ అర్బన్ : క్రీడల్లో గెలుపోటములు సహజమని ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మానుకోట జిల్లా ఇన్‌చార్జ్ బి.ఆయోధ్యరెడ్డి అన్నారు. వరంగల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–23 క్రికెట్ పోటీలు హనుమకొండలో నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో హనుమకొండ, మానుకోట జట్టు తలపడగా మానుకోట జట్టు రన్నర్స్‌గా నిలిచింది.

మునిసిపల్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

తొర్రూరు రూరల్ : మండలంలోని వెలికట్టలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ప్రథమస్థానం సాధించిన వరంగల్ జట్టుకు రూ.30వేల నగదుతోపాటు బహుమతి, ద్వితీయస్థానం సాధించిన దర్దేపల్లి జట్టుకు రూ.20వేల నగదుతోపాటు బహుమతి, తృతీయ స్థానం సాధించిన డీసీ తండా జట్టుకు రూ.10వేల నగదుతోపాటు బహుమతిని అందించారు. దాతలు ఐత్తుల యాకయ్య, మాలోత్ రాజేందర్, నరేష్‌రెడ్డి, చిదిరాల నవీన్, వెంకన్న, వినయ్, మహేష్, మోహన్‌రావు, సైదులు, రామేల్, కొమురయ్య, నిర్వాహకులు సంతోష్, ప్రభాకర్, రాజు, వంశీ, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

మహబూబాబాద్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ ఎంపిక కమిటీల ఏర్పాటులో బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్లు సూచించిన సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి కలెక్టర్ అద్వైత్ సింగ్‌కు వినతిని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్ పాల్గొన్నారు.

కొమురంభీమ్‌కు నివాళి

గంగారం : మండలంలో కొమురంభీమ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కొమురం భీమ్ చిత్రపటానికి తుడుందెబ్బ నాయకుడు బూర్క యాదగిరి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు చేయూత

మరిపెడ రూరల్ : రాంపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అదే పాఠశాల ఉపాధ్యాయుడు గుర్రం వెంకన్న చేయూతనందించడం ఎంతో అభినందనీయమన్నారు. గుర్రం వెంకన్న తన కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా రూ.5 వేలు విలువైన సామగ్రిని గురువారం విద్యార్థులకు అందజేశారు.

ప్రతీ పంటకు బోనస్ ఇవ్వాలి

కొత్తగూడ : రైతులు పండించిన ప్రతీ గింజకు ప్రభుత్వం ప్రకటించిన రూ.500ల బోనస్ ఇవ్వాలని ప్రజాపంథ నాయకులు గురువారం తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా నాయకుడు ప్రభాకర్ మాట్లాడారు.

విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

కేసముద్రం : విద్యా రంగమంతా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లెద్ర క్రిష్ణమూర్తి అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగమంతా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుందన్నారు.

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్ : వరంగల్‌లో ఈ నెల 26వ తేదీన జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓసీ క్లబ్‌లో సంఘ సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

ఎల్ఓసీ కార్యాలయం ఏర్పాటు చేయాలి

కేసముద్రం : మండల కేంద్రంలో అసిస్టెంట్ లేబర్

సంక్షిప్త సమాచారం

ఆఫీసర్(ఎల్ఓ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జి.వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే సెంటర్‌లో ఆపార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న తొర్రూర్ ఎల్ఓ కార్యాలయం ఉండటంతో కార్మికులకు ఇబ్బందికరంగా మారిందన్నారు.

పరామర్శ



తొర్రూరు రూరల్ : ఆపదలో ఉండే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను కలసి పరామర్శించారు. సోమేశ్వర్‌రావు, పసుమర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వివరణ

కేసముద్రం : ఇంటిక్వెల్లో నిర్మిస్తున్న కంకమహేశ్వర ఆలయానికి దర్వసన సొసైటీ డైరెక్టర్ కొండ్రెడ్డి దయాకర్‌రెడ్డి రూ.12,216లను గురువారం అందజేశారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

కురవి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళిత ఐక్యత కోసం నేటినుంచి భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మహాపాదయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

పొదుపుపై మహిళలకు అవగాహన

నెల్లికుదురు : మహిళా సంఘ సభ్యులను పొదుపు వైపు నడిపించడమే లక్ష్యంగా ప్రగతి సేవాసమితి పనిచేస్తుందని మండల కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న అన్నారు. మండలంలోని నైనాల గ్రామంలో గురువారం మహిళా సంఘ సభ్యులకు పొదుపుపై అవగాహన కల్పించారు.

నియామకం

దంతాలపల్లి : మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కుమ్మరికుంట్ల వీరస్వామిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి గురువారం తెలిపారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన మానస

కురవి : మండలంలోని నల్లెల్ల గ్రామానికి చెందిన అక్కినపల్లి మానస ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి, నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఎంబీబీఎస్‌లో సీటు రావడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు మానసను గురువారం అభినందించారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

కురవి : మండల కేంద్రంలోని దరణి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి, లయన్స్‌క్లబ్ ఆఫ్ మహబూబాబాద్‌నయకుడుగా గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గోపాలపురం శాఖ కార్యదర్శిగా వీరభద్రం

గార్ల : మండలంలోని గోపాలపురం పంచాయతీ సీపీఎం శాఖ కార్యదర్శిగా ఇమ్మడి వీరభద్రంను గురువారం ఎన్నుకున్నారు.

దళిత కుటుంబాలను ఆదుకోవాలి

నెహ్రూసెంటర్ : అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా దళిత కుటుంబాలకు రూ.12 లక్షల అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. ఈ నెల 26వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

చర్చి నిర్మాణానికి శంకుస్థాపన



నర్సింహులపేట : మండల కేంద్రంలోని హోస్నోలో సీఎస్ఐ నూతన చర్చి నిర్మాణానికి డోర్నకల్ బిషప్ కె. పద్మారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఉమెన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.విజయకుమారి ద్వారావు, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'ఆరు గ్యారంటీ'లు అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆలువాల వీరయ్య

చిన్నగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆలువాల వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని గుండంరాజుపల్లిలో కందుకూరి సుధాకర్ అధ్యక్షతన ఏరియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. నవంబర్ 2న నర్సింహులపేట మండల కేంద్రంలో నిర్వహించబోయే మండల మహాసభకు పార్టీ శ్రేణులు, ప్రజలందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, బండి శ్రీనివాస్, జక్కుల లింగయ్య, కొమ్మినేని రామేశ్వరం, కారపాటి వెంకన్న, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి రథసేవ

గార్ల : వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల అనంతరం గార్ల పురవీధుల్లో గురువారం రాత్రి స్వామివారికి రథసేవను భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతీఏటా



బ్రహ్మోత్సవాల అనంతరం స్వామివారిని గార్లలో రథ సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి, సమత శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి గార్ల పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని భక్తి పారవశ్యం పొందారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, పట్టభిరాం రమేష్‌బాబు, పర్వారి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాసరావు, కనకలోకం, రాములు, అర్చకులు రామయణం అచ్యుతాచార్యులు, గోవిందాచార్యులు తదితరులు పాల్గొన్నారు.